
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 143 | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా ఏపీ



## రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

## 28 ప్రాజెక్టులతో 19,739 మందికి ఉద్యోగాల కల్పన

## పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 18):**
దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు... తీర ప్రాంతం పొడవునా పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివద్ధి చేసేలా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 21వ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశమైంది. మొత్తం 28 పారిశ్రామిక ప్రతిపాదనలకు సంబంధించి రూ.22,177.84 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన రంగం, ఐటీ కమ్యూనికేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన వివిధ ప్రతిపాదనలపై చర్చించి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఏపీని దేశంలోనే ప్రముఖ హార్డ్‌వేర్ తయారీ రాష్ట్రంగా అభివద్ధి చేయాలని సమావేశంలో సీఎం స్పష్టం చేశారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ తదితర ఆధునిక సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి వంటి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేవలం ఎలక్ట్రానిక్స్ తయారీతో ఆగకుండా పరిశోధన, డిజైన్ల రూపకల్పన మాన్యుఫ్యాక్చరింగ్‌తో పూర్తి స్థాయి ఎకోసిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సోలార్ ప్యానళ్ల తయారీతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, సాంకేతికత, నైపుణ్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, తయారీ సంస్థలు వేగంగా ఏర్పాటయ్యేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. డ్రోన్, స్పేస్ సిటీల సమీపంలో ఆయా రంగాలకు అనుబంధంగా ఉండే క్లస్టర్ పరిశ్రమలు ఏర్పడేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివద్ధి చేసేందుకు తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. పోర్టులు– షిప్‌బిల్డింగ్– - మిగతా2లో

# తెలంగాణ ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు

### - ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఈసీకి సమాచారం ఇచ్చిన హైకోర్ట్

**(అంకుశం, హైదరాబాద్, సెప్టెంబర్ 18):**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దానం విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అతనిపై అనర్హత వేటు వేస్తూ సీజే ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. దానంపై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 10వ షెడ్యూల్ ప్రకారం వ్యవహరించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్నారని, ఆయనపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును కోరారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు పలు ఆధారాలు సమర్పించామని, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ మార్చి 11న ఉత్వర్వులిచ్చిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిన సీజే ధర్మాసనం.. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఈసీకి సమాచారం ఇచ్చింది.



# కాకినాడ జీజీహెచ్‌లో మెరుగైన క్యాన్సర్ వైద్య సేవలు

## రూ. 36.65 కోట్లతో ఆధునిక చికిత్సా పరికరాల ఏర్పాటు

## త్వరలో సేవల్ని ప్రారంభిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 18):**
రాష్ట్రంలో ప్రధాన ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో ఒకటైన కాకినాడ జీజీహెచ్‌లో త్వరలో క్యాన్సర్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఈ దిశగా రూ. 36.65 కోట్ల వ్యయంతో హై ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్ ( హెచ్ఇఎల్ఎ--హేలా)తో పాటు సీటీ స్కాన్ మెషీన్ ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓయన్‌జీసీ అంగీకరించింది. ఈ ఆధునిక పరికరాల ఏర్పాటుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ ( సియస్ఆర్) కింద వ్యయాన్ని భరించేందుకు ఓయన్‌జీసీ ముందుకొచ్చింది. భారీ వ్యయంతో కూడిన ఈ పరికరాలు ఏర్పాటుకు సంబంధించి ఓయన్‌జీసీ మరియు కాకినాడ జీజీహెచ్ ల మధ్య ఒప్పందం చేసుకునేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. కాకినాడ ప్రాంత ప్రజల ప్రయోజనం కోసం సాయమందించేందుకు ముందుకొచ్చిన ఓయన్‌జీసీ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. పరికరాల కొనుగోలు, ఏర్పాటును వీలైనంత త్వరలో పూర్తి చేసి క్యాన్సర్ రోగులకు ఆధునిక చికిత్సలను ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.

కాకినాడ జీజీహెచ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ రోగులకు టెలీకోబాల్ట్ మెషీన్ ద్వారా రేడియేషన్ చికిత్సను అందిస్తున్నారు. కోబాల్ట్ రేడియో న్యూక్లైడ్ ఆధారంగా పనిచేసే ఈ మెషీన్ ద్వారా అందించే రేడియేషన్ రోగి క్యాన్సర్ కణాలతో పాటు సాధారణ కణజాలాన్ని కూడా ప్రభావితం - మిగతా2లో



# డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



## 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడిలు

## 80 శాతం రాయితీపై కంటింజెన్సీ విత్తనాలకు రూ.200 కోట్లు

## పంటల బీమాకు 44 లక్షల దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల బీమా రక్షణ

## సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో మంత్రి అచ్చెన్నాయుడు

**(అంకుశం, హైదరాబాద్, సెప్టెంబర్ 18):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. - మిగతా2లో

# పన్నుల వసూళ్లలో భారీ జోరు

## రూ.12.12 లక్షల కోట్లు దాటిన ఆదాయం!

## నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 13 శాతం పెరుగుదల

## స్థూల పన్ను వసూళ్లు రూ.14.3 లక్షల కోట్లు



## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని

సిద్దిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తన భూములను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

## పన్నుల వసూళ్లలో భారీ జోరు..

కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13 శాతం పెరిగి రూ.12.12 లక్షల కోట్లకు చేరాయి. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

ఇదే సమయంలో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగి రూ.14.3 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.48 శాతం పెరిగి సుమారు రూ.5.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను, హిందూ అవిభక్త కుటుంబాల (హెచ్‌యూఎఫ్) నుంచి వచ్చిన వసూళ్లు 6 శాతం పెరిగి రూ.6.16 లక్షల కోట్లకు పైగా చేరాయి. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) వసూళ్లలోనూ భారీ పెరుగుదల కనిపించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 53 శాతం పెరిగి రూ.40,214 కోట్లకు చేరాయి. పన్ను రిఫండ్ల జారీ కూడా 29 శాతానికి పైగా పెరిగి రూ.2.2 లక్షల కోట్లను దాటింది.

మరోవైపు సెప్టెంబర్ 17 వరకు అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరిగి రూ.5.22 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 18 శాతం పెరిగి రూ.4.16 లక్షల కోట్లుగా, నాన్-కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 9.24 శాతం పెరిగి రూ.1.06 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

ఇక ఏప్రిల్-జూలై మధ్య నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.4.55 లక్షల కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 26.8 శాతం. గత ఏడాది ఇదే కాలంలో ద్రవ్యలోటు రూ.4.7 లక్షల కోట్లు ఉండగా.. ఈసారి కొంత తగ్గింది. 2026-27లో ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ..

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలు భారీ ఎత్తున తరలివస్తున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ భేటీలో రూ.526.25 కోట్ల పెట్టుబడులతో 8,896 ఉద్యోగాలు కల్పించే 10 కీలక ఐటీ ప్రాజెక్టులకు, అలాగే క్వాంటం టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టించగల పలు ప్రాజెక్టులకు బోర్డు ఆమోదముద్ర వేసింది.

**విశాఖకు ఐటీ కళ.. అమరావతిలో క్వాంటం విప్లవం**

ఐటీ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో విశాఖపట్నం మరోసారి ఐటీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. తాజాగా జరిగిన ఎస్ఐపీబీ భేటీలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ డెలాయిట్, విశాఖలో రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో వైజాగ్‌లో "ఇంటిగ్రేటెడ్ హబ్ ఏఐ ఉ టెక్ ట్రైనింగ్ సెంటర్"ను నెలకొల్పనుంది. ఈ కేంద్రం ద్వారా 2,400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మరోవైపు, రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఇందులో భాగంగా సృష్టి క్వాంటం ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,700 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటం కంప్యూటింగ్ హార్డ్‌వేర్, నానోఫ్యాబ్రికేషన్ తయారీ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే దాదాపు 3,000 ఉద్యోగాలు రానున్నాయి. వీటితో పాటు క్వాంటం కోడాన్, అరోహాక్ టెక్నాలజీస్, ట్రైక్వాంటా లాబ్స్, ఫోటాన్‌కోర్ సిస్టమ్స్, వెరిడేటా హెల్త్ వంటి సంస్థలు కూడా అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ కంపెనీల రాకతో క్వాంటం ఏఐ, డ్రగ్ డిస్కవరీ, ఫోటోనిక్స్ క్వాంటం రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాల్లో రాష్ట్ర యువతకు ఉజ్వల అవకాశాలు లభించనున్నాయి.

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి. కడప జిల్లాలో ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ రూ.70 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న యూనిట్‌కు ప్రోత్సాహకాల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తాజా నిర్ణయాలతో విశాఖపట్నం, అమరావతి, కడప వంటి ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. లోకేశ్ నాయకత్వంలో ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు, రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు.

ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు.

రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

## అనంతలో గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్

ఓంకారం పతాకావిష్కరణ.. ప్రశాంత వాతావరణంలో ముగించాలని పిలుపు

రహదారులు, కూడళ్లలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 18** అనంతపురం?జిల్లా కేంద్రంలోని అనంతపురం పట్టణంలోసప్తగిరి సర్కిల్ సమీపంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు వినాయక శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిజిల్లా ఎస్పీ పి. జగదీష్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూశోభాయాత్రను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ ఓంకారం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. భక్తులందరూ ఆధ్యాత్మిక చింతనతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శోభాయాత్రను ప్రశాంతంగా ముగించాలని పిలుపునిచ్చారు. ?అనంతరం వినాయక ఊరేగింపు కొనసాగే ప్రధాన రహదారులు, కీలక కూడళ్లలో ఎస్పీ స్వయంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పోలీసు బందోబస్తును ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పోర్టు ఇన్‌ఫ్రా ఎకో సిస్టమ్‌గా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

లాజిస్టిక్స్--పరిశ్రమలను అనుసంధానించే సమగ్ర ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. లాజిస్టిక్స్ రంగంపై విస్తతంగా పనిచేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అభివద్ధి చేయాలని అన్నారు. పోర్టులు, రైలు, రోడ్డు, ఎయిర్ కార్గో, అంతర్గత జల రవాణా వంటి అన్ని రవాణా మార్గాలను అనుసంధానం చేసి సమగ్ర లాజిస్టిక్స్ ఎకోసిస్టమ్‌ను అభివద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ తో తిరుపతి జిల్లా ఎగుమతుల్లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా 12 స్థానంలో ఉందని ఎగుమతుల్లో టాప్--5లోకి తీసుకురావాలని సీఎం సూచించారు. రాష్ట్ర యువత నైపుణ్యాల్లో అగ్రస్థానంలో ఉండాలని సీఎం అన్నారు. 10వ తరగతి నుంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దష్టి సారించాలని సూచించారు. దీనిపై స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పీఎం సేతును కూడా అనుసంధానం చేసుకుంటూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విశాఖపట్నంలోని అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణతో పాటు సివిల్ ఏవియేషన్ సహా ఎంఆర్వో ఫెసిలిటీని కూడా అభివద్ధి చేస్తున్న విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఇప్పటివరకు జరిగిన 21 ఎస్ఐపీబీ సమావేశాల్లో మొత్తం 387 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.14.05 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.79 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంది. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పరిశ్రమలు, ఐటీ, ఐ అండ్ ఐ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కాకినాడ జీజీహెచ్‌లో మెరుగైన క్యాన్సర్ వైద్య సేవలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తుందని, దీనివల్ల రోగులకు కొంత ఇబ్బంది ఎదురవుతుందని కాకినాడ జీజీహెచ్ రేడియేషన్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్ తెలిపారు. లీనియర్ యాక్సిలరేటర్ ద్వారా అందించే చికిత్సలో ఈ దుష్పరిణామాలు ఉండవని ఆయన అన్నారు. కాకినాడ నగరంలో ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో 3 లీనియర్ యాక్సిలరేటర్లు అందుబాటులో ఉన్నాయని, కాకినాడ జీజీహెచ్‌లో సాధారణ లీనియర్ యాక్సిలరేటర్ కంటే మెరుగైన రూ.30 కోట్ల వ్యయంతో కూడిన హై ఎనర్జీ లీనియర్ యాక్సిలరేటర్ (హేలా)ను ఏర్పాటు చేయనున్నామని, దీనివల్ల మరింత మెరుగైన సేవలు లభిస్తాయని తెలిపారు.

## డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదారాబాద్ లో సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారానికి, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ అమల్లో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 60 లక్షల ?కవీ--ఓఐ అచీ లబ్ధిదారుల్లో 52.08 లక్షల మందికి ఉ్బటర్ఘుట ఐఈలు సష్టించి 86.8 శాతం ప్రగతి సాధించామన్నారు. ఖరీఫ్--2026లో డిజిటల్ పంటల సర్వే ద్వారా సుమారు 68 లక్షల మంది రైతులకు చెందిన 97 లక్షల ఎకరాల పంట విస్తీర్ణాన్ని నమోదు చేశామని తెలిపారు. ఈ డేటాను పంట విస్తీర్ణం, దిగుబడి అంచనాలకు వినియోగిస్తున్నామని, అగ్రిస్టాక్‌ను ఎరువుల పంపిణీ, వీ?క కొనుగోళ్లు, ఉత్పత్తి అంచనాలు, ?కవీఊఆ్గతో అనుసంధానం చేస్తున్నామని వివరించారు.

సమగ్ర డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగించాలని మంత్రి కోరారు. భూ రికార్డుల అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జియో--రిఫరెన్స్ చేసిన గ్రామ పటాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిస్టాక్ ఆధారిత కొనుగోళ్లు, పంటల బీమా తదితర సేవల కోసం వివిధ శాఖల మధ్య డేటా అనుసంధానాన్ని మరింత సులభతరం చేయాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ పప్పుధాన్యాల సాగులో రాష్ట్రం దాదాపు 99 శాతం లక్ష్యాన్ని సాధించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 3.4 లక్షల హెక్టార్లు కాగా కంది, మినుము, పెసర పంటల్లో కొన్ని లక్ష్యాలను మించి సాగు నమోదైందన్నారు. పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ కింద కంది, మినుముల 100 శాతం కొనుగోలుకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. స్వల్పకాలిక, కరువును తట్టుకునే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పశుగ్రాస పంటలను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన పంటలకు ప్రభుత్వపరంగా బైబ్యాక్ భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పంటల బీమా నమోదును ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టడంతో రైతుల నుంచి భారీ స్పందన లభించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 44 లక్షల దరఖాస్తులు అందగా, వీరిలో 18.83 లక్షల మంది రుణ రైతులు, సుమారు 26 లక్షల మంది రుణేతర రైతులు ఉన్నారని చెప్పారు. గత ఏడాది సుమారు 2 లక్షలుగా ఉన్న రుణేతర రైతుల నమోదు ఈ ఏడాది 26 లక్షలకు పెరగడం విశేషమన్నారు. సుమారు 17 లక్షల హెక్టార్లకు దాదాపు రూ.16 వేల కోట్ల బీమా రక్షణ కల్పించామని, మొత్తం ప్రీమియం సుమారు రూ.630 కోట్లు కాగా రైతుల వాటా దాదాపు రూ.270 కోట్లుగా ఉందని వివరించారు.

## దొంగ దీక్షలు ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరు.... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ :18** అధికారంలో ఉండగా పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర కాలువ పనులు చేయకుండా ఇప్పుడు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 50లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను, 35 లక్షల ఆర్.డి.ఎస్.ఏ, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే 40లక్షల జల జీవన మిషన్ నిధులతో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీటి సరఫరా చేయు పథకాన్ని కూడా ప్రారంభించారు. ఒకే గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వేపకుంట గ్రామం అంటే పరిటాల రవీంద్రతో పాటు ఆయన తండ్రి శ్రీరాములుకు కూడా చాలా ఇష్టమన్నారు. మాకు ఎంతో మంది కుటుంబసభ్యుల్లాంటి వారు ఇక్కడ ఉన్నారన్నారు. గ్రామంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పనులకు శంకుస్థాపన చేసినప్పుడు ఇవి ఎప్పటికి పూర్తి చేస్తారని కొందరు మాట్లాడారని.. కానీ 3నెలల్లోనే చేసి చూపించామన్నారు. పంచాయతీ భవనం, నీటి సమస్య తీరిందన్నారు. ప్రస్తుతం కొత్త పింఛన్లు కావాలని చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని.. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పార్టీలకతీతంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారన్నారు. పేరూరు డ్యాంకు నీరు ఇచ్చేందుకు తాము కాలువ కోసం భూములు అడిగితే రైతులు ఉదారంగా ముందుకొచ్చారన్నారు. పార్టీ మారిన తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు కనీసం భూపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. వారు ఆ రోజే ఈ పనులు పూర్తి చేసి ఉంటే. పేరూరుకు నీరు వచ్చి ఉండేదన్నారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయని. దీనిపై విమర్శలు చేస్తున్న వారు కాలువ మీదకు వెళ్లి చూడాలన్నారు. కళ్లు ఉండి కూడా చూడలేని వారు మేము ఏమీ చేయలేదని.. ఇప్పుడు నీరు ఇవ్వాలంటూ దీక్షలు చేస్తున్నారని. వారికి అంత చిత్తశుద్ధి ఉంటే గత ఐదేళ్లలో ఈ పనులు ఎందురు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇక్కడ భూములిచ్చిన రైతులకు పరిహారం కచ్చితంగా అందిస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయాన్ని స్వయంగా చెప్పారన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కూడా పూర్తి చేస్తామన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామంలో 9ఎకరాల భూమి కొనుగోలు చేసి పట్టాలిచ్చామన్నారు. అయితే కొందరు ఇళ్లు కట్టుకోకపోవడం వలన ఆ తర్వాత వచ్చిన వైసీపీ వారు భూమిని ఆక్రమించారన్నారు. దీనిపై కోర్టుకు కూడా వెళ్లినట్టు చెప్పారు. తహసీల్దార్ వెంటనే చొరవ తీసుకుని ఇక్కడ పేదలకు పట్టాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు భజన మందిరం కావాలని గ్రామస్తులు అడిగారని త్వరలో వాటిని మంజూరు చేయిస్తామని, ముఖ్యంగా ప్రజలకు ఎవరు మంచి చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలని. మాటలు చెప్పే నాయకులకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఆదేశాలమేరకు"త్వరలొ జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ధర్మవరం మున్సిపాలిటిలొ గతంలొ ముపై రెండు(32)వార్డులు ఉన్నప్పుడు యస్సి-02,యస్టి-01 రిజర్వేషన్ కల్పించారు. నలభై(40)వార్డులు పెరిగినప్పుడు రిజర్వేషన్ పెంచలేదు.ప్రస్తుతం గ్రేడ్ వన్ మున్సిపాలిటి, నలభై ఎనిమిది(48)వార్డులు పెరిగాయి కావున యస్సిలకు-ఐదు(05),యస్టిలకు-మూడు(03)సీట్లసంఖ్యను పెంచాలని మున్సిపల్ కమీషనర్-వెంకటరమణయ్యకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలొ"వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ"యస్టిసెల్ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి-దేవరకొండ రమేష్, యస్సిసెల్ రాష్ట్ర కార్యదర్శి-యం.చౌడప్ప,యస్సిసెల్-రూరల్ అధ్యక్షులు-కునుతూరు గోపాల్, బత్తుల.నాగార్జున, పి.కుళ్లాయప్ప,పి. శ్రీనివాసులు,సాకే. వెంకటేష్,నామాల రామాంజినేయులు.వెంకటరమణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్ధులకు ప్రశంసా పత్రాలు అందజేత



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18** బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు మంత్రి సత్య కుమార్ సార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అండ్ ప్రశాంశ పత్రాలు అందజేయడం జరిగింది. కరాటే మాస్టర్ ఎస్.ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో ల జీవి ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కళాజ్యోతి సర్కిల్ లో ఉన్నటువంటి స్కూల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ పి.డి స్వరూప సంద జగన్నాథం

వీరందరి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. అలానే చదువులతోపాటు క్రీడల్లో కూడా ముందుండి మీ ఆరోగ్యాన్ని ఆత్మస్ ధైర్యాన్ని పెంపొందించుకునే విధంగా ఈ క్రీడా రంగంలో ఉండడం వలన మీకు ఉజ్జలమైన భవిష్యత్ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కరాటే క్రీడను నేర్చుకొని మీ సెల్ఫ్ కాన్ఫిడెంట్ సెల్ఫ్ డిఫెన్స్ ఇతరులకు ఏ విధమైన ఆపద సమయంలో ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు అలానే మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్ +. నవ్య శ్రీ ఏ. ఉదయ్ అండ్ కొండ. అర్చన క్రీడాకారుల తల్లిదండ్రులు కార్యక్రమంలో సంతోషం వ్యక్తం చేశారని కరాటే కోచ్ ూ. ఇనాయత్ భాషా తెలియజేయడం జరిగింది.

# మైనారిటీల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:18:** మైనారిటీల సంక్షేమం,అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి మైనారిటీ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షతన కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో కమిటీ సభ్యులు,ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఇసాక్ భాషా,వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష,జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతంగా ఉందని,జిల్లాలో మూడు లక్షలకు పైగా మైనారిటీ జనాభా ఉందన్నారు.మైనారిటీ వర్గాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కళాశాల,ఒక ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని మైనారిటీల సంక్షేమ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విద్య ద్వారా మైనారిటీ యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన మసీదులు,చర్చిలకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనారిటీ వర్గాలకు అందాల్సిన రుణాలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనంతపురం జిల్లాలో మైనారిటీల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ పర్యటించడం ఇదే తొలిసారి అని మైనారిటీ సోదరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.రెండు రోజుల పర్యటనలో జిల్లాలోని మైనారిటీలకు సంబంధించిన అనేక సమస్యలను కమిటీ గుర్తించడం అభినందనీయమన్నారు.మైనారిటీల సమస్యలను స్వయంగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.మైనారిటీల సంక్షేమం,విద్య, ఉపాధి,ఆర్థికాభివృద్ధిలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు,జలప్రదాత, దివంగతనేత"శ్రీ.వైయస్. రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతి" సందర్భంగా "శ్రీ.కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి ఆదేశాలమేరకు" ధర్మవరం పట్టణంలొ–పాండురంగస్వామి సర్కిల్ లొ ఉన్న "వై యస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు" అర్పించిన "వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు–కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ...



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 18** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా శింగనమలలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణశ్రీ. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ప్రధానమంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాను. 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని దేశ సేవకు అంకితం చేసి, భారతదేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేసి. ఆయనకు ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించాను. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమంతో పాటు దేశ ప్రగతి కోసం ప్రధానమంత్రి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం. సేవా సంకల్ప అభియాన్ స్ఫూర్తితో ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేద్దాం.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసిన మంత్రి పయ్యావుల కేశవ్



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 18 :** ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు ఆర్థిక అంశాలు,రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అందుతున్న సహకారం,రాష్ట్ర ఆర్థిక పురోగతికి సంబంధించిన అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాల్సిన అంశాలను మంత్రి పయ్యావుల కేశవ్ కేంద్ర ఆర్థిక మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు.

## ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి విచ్చేసిన జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**స్వాగతం పలికిన కదిరి జనసేన నాయకులు**



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:18:** జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజక వర్గం శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి దేవాదాయ ధర్మాదాయ ఉప కమిషనర్ ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ అర్చకులు శ్రీ వారి ఆలయ చరిత్రను,శ్రీ వారి విశిష్ఠతను తెలుపుతూ పునః దర్శనం ప్రాప్తి కలగాలని వేద ఆశీర్వాదం చేస్తూ శ్రీ వారి తీర్థ ప్రసాదాలతో పాటుగా శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్,నాయకులు కుట్టాల లక్ష్మణ,రాజేంద్ర,బసెట్టి శ్రీనివాసులు,తుమ్మల రవీంద్ర,ఇర్ఫాన్,రా మ్మోహన్, రామచంద్ర, పవన్ కళ్యాణ్ వీరాభిమాని డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 18** బాలాజీ విద్యాసంస్థల అధినేత బాలాజీ విద్యా సంస్థల కరస్పాండెంట్ శ్రీ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సార్ గారీ జన్మదినాన్ని శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతరులు కేక్ కట్ చేసి జన్మదినాన్నిఘనంగా జరుపుకోవడం జరిగిందిఈ కార్యక్రమం లో ధర్మవరం శ్రీ నివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. ముసలి రెడ్డి తదితరులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## మూర్తి పల్లి లో కొలువు దీరిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్బుల్.



**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:18:** జరిపిటి కుటుంబం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు మూర్తిపల్లి లో వినాయక మండపం లో వినాయకున్ని దర్శించి పూజలు గావించిన కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మక్బుల్.ఈ కార్యక్రమం లో జరిపిటి గోపాల కృష్ణ,జరిపిటి రామచంద్ర,జరిపిటి గిరీష్,జరిపిటి నవీన్, జరిపిటి కుటుంబ సభ్యులు,కదిరి వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# చేయి తడిపితేనే న్యాయమా..?

**అంకుశం న్యూస్ మడకశిర సెప్టెంబర్ 18** మడకశిర పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌పై ఆరోపణలు.. బాధితుడితో సంభాషణగా చెబుతున్న ఆడియో వైరల్ మడకశిర: పోలీస్ స్టేషన్ అంటే బాధితులకు న్యాయం జరిగే వేదిక. అలాంటి చోటే డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తే పరిస్థితి ఎలా ఉంటుంది..? మడకశిర పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఓ హెడ్ కానిస్టేబుల్ వ్యవహారశైలిపై ప్రస్తుతం ఇలాంటి ఆరోపణలే చర్చనీయాంశంగా మారాయి. సమస్య పరిష్కారం కోసం వచ్చిన ఓ బాధితుడితో జరిగిన సంభాషణగా చెబుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

**డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందా..?**

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియోలో డబ్బులు చెల్లిస్తేనే పని చేస్తారనే విధంగా సంభాషణ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. పోలీస్ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే వైరల్ అవుతున్న ఆడియో నిజమైనదేనా, అందులోని సంభాషణ ఏ సందర్భంలో జరిగిందనే విషయాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

**ఫోన్‌పే ద్వారా చెల్లింపులా..?**

ఇదే వ్యవహారంలో మరో ఆరోపణ కూడా స్థానికంగా వినిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల నుంచి తీసుకుంటున్నట్లు ఆరోపణలు



ఎదుర్కొంటున్న సొమ్మును నేరుగా తీసుకోకుండా, హెడ్ కానిస్టేబుల్ కుమారుడి ఫోన్‌పే ఖాతాకు బదిలీ చేయించేవారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి లావాదేవీల ఆధారాలు ప్రస్తుతం బహిరంగంగా అందుబాటులో ఉన్నాయా..? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఆరోపణలు నిజమా, కాదా అనేది సంబంధిత ఖాతాల లావాదేవీలు, ఫిర్యాదుదారుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలించిన తర్వాతే తేలే అవకాశం ఉంది.

**గత ఆరోపణలపై బదిలీ.. అయినా మారని తీరు?**

ఇదిలా ఉండగా.. సదరు హెడ్ కానిస్టేబుల్‌పై గతంలోనూ ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మడకశిర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలోనే మరోసారి డబ్బుల వ్యవహారానికి సంబంధించిన ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.

ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన సిబ్బందిపై ఇలాంటి ఆరోపణలు రావడం పోలీస్ శాఖ ప్రతిష్టపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సెటిల్‌మెంట్లపైనా ఆరోపణలు**

ఫిర్యాదు వచ్చిన సందర్భాల్లో డబ్బులు తీసుకుని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ప్రస్తుతం ఆరోపణల స్థాయిలోనే ఉన్నాయి. వీటిపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు ఏమిటో తేలే అవకాశం ఉంది.

వైరల్ అవుతున్న ఆడియోతో పాటు ఫోన్‌పే లావాదేవీలుగా చెబుతున్న ఆరోపణలపై కూడా ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. బాధితుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే డబ్బుల ఆరోపణలు వినిపించడం పట్ల ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. వైరల్ ఆడియో, ఆరోపణలు, ఆర్థిక లావాదేవీలపై పూర్తి స్థాయి విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

అంకుశం
సాయంకాలం దినపత్రిక
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

# యువ క్రికెటర్లు లకు ఆర్డిటి ఒక వరం









**హిందూపురం క్రీడా సంస్కృతికి నిలయం**

**అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి**

**మచ్చా రామలింగారెడ్డి, చైర్మన్, క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ,**

**అంకుశం న్యూస్ హిందూపురం సెప్టెంబర్ 18** జిల్లాలోని ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లకు ఆర్డిటి క్రికెట్ కార్యక్రమం ఒక వరం లాంటిదని క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా మంచో ఫెర్రర్ జిల్లాలో అనేక చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగాఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆసక్తికర యువ క్రికెటర్లందరూ ఆర్డిటి క్రికెట్ టాలెంట్ కార్యక్రమంలో పాల్గొని ఉపయోగించుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని యువ క్రికెటర్లకు ఇది ఒక వరం లాంటిది అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారుగ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రికెటర్లను గుర్తించి, వారి ప్రతిభను అభివృద్ధి చేసి, వారికి ప్రోత్సాహం అందించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ఞ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమంలో భాగంగా హిందూపురంలో క్రికెట్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి =ఞ క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, హిందూపురం క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అధ్యక్షుడు మరియు మాజీ మున్సిపల్ ఛైర్మన్ బి.ఎస్. విద్యాసాగర్, హిందూపురం క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి దీపక్, బీసీసీఐ అంపైర్ అన్సర్ ఖాన్, ఆర్డిటి ఏపీసి జయచంద్రారెడ్డి, సీనియర్ క్రీడాకారులు బాబ్జీ, భాస్కర్, సెలెక్టర్లు సి. వెంకటేష్, యోగానంద, విజయ్ రాజు, ఆర్డిటి కోఆర్డినేటర్ ప్రవీణ్, కోచ్ సల్మాన్ పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో మొత్తం 86 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ, హిందూపురం క్రీడా సాంస్కృతికి నిలయమని గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ అందించడం ఆర్డిటి లక్ష్యమని తెలిపారు. అనంతపురం ప్రాంతంలో శిక్షణ శిబిరాలు, మ్యాచ్‌లు నిర్వహించడం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారుల నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఆర్డిటి కృషి చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బి.ఎస్. విద్యాసాగర్ మాట్లాడుతూ, పెనుకొండ ప్రాంతానికి చాలా కాలం నుంచే గొప్ప క్రీడా సంస్కృతి ఉందని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో యువ క్రీడాకారులు హైస్కూల్ స్థాయిలో అందుబాటులో ఉన్న క్రీడా మైదానాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి =ఞ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని విద్యాసాగర్ తెలిపారు. మోంచో ఫెర్రర్ క్రీడలపై ఎంతో ఆసక్తి, అభిరుచి కలిగిన వ్యక్తి అని, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి అద్భుతమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ ఒక మంచి కార్యక్రమమని ఆయన అన్నారు. హిందూపురానికి ఉన్న క్రికెట్ చరిత్రను కూడా విద్యాసాగర్ గుర్తుచేశారు. 1961, 1989 సంవత్సరాల్లో హిందూపురంలో అనేక అంతర్రాష్ట్ర క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించామని, ఆ మ్యాచ్‌లలో రాహుల్ ద్రావిడ్, ఆశిష్ కపూర్ వంటి ప్రముఖ క్రికెటర్లు కూడా పాల్గొన్నారని తెలిపారు.

రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రికెటర్లకు తమ ప్రతిభను ప్రదర్శించి, క్రికెట్‌లో ముందుకు సాగేందుకు ఇది మంచి అవకాశమని నిర్వాహకులు తెలిపారు.

# అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన విద్యార్థుల ఆర్టీసీ బస్సు





**డ్రైవర్ చాకచక్యంతో సురక్షితంగా బయటపడిన విద్యార్థులు**

**ఒకే బస్సులో 120 మంది.. మరో బస్సు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి**

**గుడిబండ, సెప్టెంబర్ 18 (అంకుశం న్యూస్ మడకశిర):** గుడిబండ మండల పరిధిలోని కదుపులయపాళ్యం గ్రామ సమీపంలో విద్యార్థులతో వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు శుక్రవారం అదుపుతప్పి రహదారి పక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు అదుపుతప్పిన సమయంలో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి చాకచక్యంగా బస్సును నియంత్రించడంతో విద్యార్థులు సురక్షితంగా బయటపడినట్లు స్థానిక గ్రామస్తులు తెలిపారు.

**రూట్ వివరాలు:**

నాచేపల్లి నుంచి గుడిబండ మీదుగా జవనదుకు, రామాయహట్టి, కదుపులయపాళ్యం గ్రామాల మీదుగా ఈ ఆర్టీసీ బస్సు మడకశిరకు రాకపోకలు సాగిస్తోంది. ఈ మార్గంలో ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పెద్ద సంఖ్యలో బస్సులో ప్రయాణిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

**ప్రమాదం జరిగిన తీరు:**

కదుపులయపాళ్యం గ్రామ సమీపంలోని మలుపు వద్ద బస్సు అదుపుతప్పి ఒక్కసారిగా రహదారి పక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును నియంత్రించడంతో పెద్ద ప్రమాదం జరగకుండా నివారించగలిగారని స్థానికులు తెలిపారు.

**విద్యార్థులు సురక్షితం:**

బస్సు పొలంలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్నారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థులంతా సురక్షితంగా బయటపడినట్లు స్థానికులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

**120 మంది విద్యార్థులు:**

ఈ బస్సులో సుమారు 120 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నట్లు డ్రైవర్ తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఒక బస్సులో సుమారు 60 నుంచి 70 మంది వరకు మాత్రమే ప్రయాణించే అవకాశం ఉండగా, దాదాపు 120 మంది విద్యార్థులు ఒకే బస్సులో ప్రయాణించాల్సి రావడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక సంఖ్యలో ప్రయాణంతో ఇబ్బందులు: విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఒకే బస్సులో ఎక్కువ మంది ప్రయాణించాల్సి వస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉదయం విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో, సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో బస్సులో రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

**మరో బస్సు ఏర్పాటు చేయాలి:**

విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఈ రూట్‌లో మరో ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఒకే బస్సుపై అధిక భారం పడకుండా విద్యార్థులను రెండు బస్సుల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల రాకపోకల సమయాల్లో అదనపు సర్వీసు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**రహదారి పరిస్థితిపైనా ఆందోళన:**

కదుపులయపాళ్యం గ్రామ సమీపంలోని రహదారిలో ఉన్న మలుపు వద్ద తరచూ వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రహదారి వెడల్పు తక్కువగా ఉండటం, మలుపు వద్ద వాహనాల రాకపోకలు సరిగా కనిపించకపోవడం వంటి సమస్యలను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

**రహదారి వెడల్పు చేయాలి:**

విద్యార్థులు, గ్రామీణ ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ఈ మార్గాన్ని అధికారులు పరిశీలించి అవసరమైన చోట రహదారిని వెడల్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద తగిన రక్షణ చర్యలు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**డిపో మేనేజర్ స్పందించాలి:**

తాజాగా జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల సంఖ్యపై అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి, వారి అవసరాలకు అనుగుణంగా అదనపు బస్సును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారులు దృష్టి సారించాలి:**

డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్ల విద్యార్థులు సురక్షితంగా బయటపడినప్పటికీ, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితుల్లో పాడి రైతులకు అండగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:18:ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాడి రైతులకు పశుగ్రాసం కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టే ఉద్దేశంతో తనకల్లు మండలం,చెక్కవారిపల్లి చెరువు పరిధిలో సుమారు 100 ఎకరాల్లో సామూహిక పశు గ్రాసం పెంపకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పశుగ్రాసం గడ్డి విత్తనాలను చల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్షాభావ పరిస్థితుల్లో పాడి రైతులు ఇబ్బందులు పడకుండా పశుగ్రాసాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి పశుసంపదను కాపాడటంతో పాటు,పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పాడి రైతుల సంక్షేమం,వారి జీవనోపాధి మెరుగుదల కోసం అవసరమైన సహకారం అందిస్తూ,కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.

## పుట్టపర్తి మోడల్ స్కూల్, కేజీబీవీలలో విద్యా ప్రమాణాలను పరిశీలించిన కేంద్ర కార్యదర్శి

**ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, మౌలిక వసతులపై కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంతృప్తి**






**అంకుశం న్యూస్ పుట్టపర్తి , సెప్టెంబర్,18:** కేంద్ర ప్రభుత్వ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండల పర్యటన కార్యక్రమం శుక్రవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో విద్యాశాఖ అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు, డిజిటల్ బోధనా పద్ధతులు, మౌలిక వసతుల కల్పనను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈ ఉన్నత స్థాయి పర్యటన నిర్వహించబడింది. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు సమీపంలో ఉండి పాఠశాలల ప్రగతిని, విద్యార్థుల సమగ్ర వికాసానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పుట్టపర్తి మండలం జాగరాజుపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ (ఞామీ), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) మరియు శివాలయం వీధిలోని మోడల్ ప్రైమరీ స్కూళ్లను కార్యదర్శి సందర్శించారు. పాఠశాలలకు విచ్చేసిన ఆయనకు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ప్రొఫైల్, విద్యార్థుల నమోదు వివరాలను పరిశీలించిన అనంతరం గ్రంథాలయం, ఫిజిక్స్, బయాలజీ మరియు ఆధునిక ఞజువీ ల్యాబ్‌లను తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఞవీ-ఞఎ=× పథకం కింద పాఠశాలలో సమకూరిన ఆధునిక మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వివరాలను 'ట్రాన్స్‌ఫార్మేషన్ గ్యాలరీ' ద్వారా ప్రదర్శించగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవీంద్రనాథ్ రెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష దేవానందరెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,కె. శ్యాముల్ , ఆర్జేడీ, కడప,జి.క్రిష్టప్ప, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీ సత్యసాయి జిల్లా మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ప్రమాణాలు, డిజిటల్ విద్య అమలు, మౌలిక వసతుల పట్ల కేంద్ర కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్ తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**




**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 18:-** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నవంబర్- 2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనకు తరలిరండి ఎమ్మెల్యే సునీత పిలుపు...



**అంకుశం న్యూస్, రామగిరి, సెప్టెంబర్:18** ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనకు పెద్ద ఎత్తున తరలి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రామగిరి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి భవనంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 22న నారా లోకేష్ రాప్తాడుతో పాటు చెన్నేకొత్తపల్లికి రానున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. రాప్తాడులో ర్యాలీ ఉంటుందని.. అలాగే పార్టీ కార్యకర్తల సమావేశం కూడా ఉంటుందన్నారు. ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహావిష్కరణ ఉన్న నేపథ్యంలో భారీగా తరలివస్తామని నాయకులు చెబుతున్నారన్నారు. రామగిరి మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు వచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. దీనిపై నాయకులు చొరవ తీసుకుని పర్యటనకు వచ్చేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మంది రామగిరి నుంచే రావాలన్నారు. మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికి.. నియోజకవర్గంలో మన పార్టీ బలాన్ని చూపించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు.